UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: **27677242;** Fax No: **27650366; email:aputf2000@yahoo.com**

ప్రచురణార్థం **తేది. 09.12.2013**

# ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్‌కార్డ్సు గురించి ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు ముఖ్య కార్యనిర్వహణాధికారితో చర్చించిన యుటియఫ్ రాష్ట్ర నాయకులు

హెల్త్‌కార్డుల ఎన్‌రోల్‌మెంట్ సందర్భంగా వస్తున్న సందేహాల గురించి ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు సిఇఓ ధనుంజయ రెడ్డితో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, ఐ.వెంకటేశ్వరరావు మరియు గౌరవాధ్యక్షులు ఎన్.నారాయణ చర్చించారు. ఈ సందర్భంగా సిఇఓగారు మాట్లాడుతూ జనవరి 2014 నుండి మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీము ఉద్యోగుల ఆరోగ్య పథకము (ఇహెచ్‌ఎస్) వర్తించే వారికి రద్దవుతుందన్నారు. 2013 డిసెంబర్ 31లోగా కార్డ్సు పొందిన వారికి మాత్రమే జనవరి 2014 ఒకటి నుండి నగదురహిత హెల్త్ స్కీములో వైద్యము చేయించుకోవచ్చునన్నారు. 31 డిసెంబర్‌లోగా ఎన్‌రోల్ చేసుకోకుండా వుండి కార్డు పొందని వారికి ఎటువంటి ఆరోగ్య పథకము వర్తించదన్నారు. జనవరి జీతాలు, పెన్షన్ల నుండి ప్రీమియం మినహాయింపు చేస్తారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు త్వరగా ఎన్‌రోల్ చేసుకునేటట్లు ప్రోత్సహించమని మన సంఘాన్ని కోరినారు. సందేహాలు వచ్చినప్పుడు ఇహెచ్‌ఎఫ్ వెబ్‌సైటు ద్వారా అడగవచ్చునన్నారు. Frequently asked questions (FAQ) పై వివరణలు వెబ్‌సైట్‌లో పెడ్తామన్నారు.

తల్లిదండ్రుల ఆధారిత విషయంలో కుటుంబం అంటే భార్య, భర్త పిల్లలు మరియు భర్త తల్లిదండ్రులు మాత్రమే అనే అభిప్రాయములో వున్నారు. కుమార్తెలపై ఆధారపడి జీవించే తల్లిదండ్రులు కూడ వున్నారని చెప్పాము. కాబట్టి మహిళా ఉద్యోగుల తల్లిదండ్రులను కూడ చేర్చే అవకాశము వుండాలని చెప్పాము. తెల్ల రేషన్ కార్డు, వృద్ధాప్య పెన్షన్, విడో పెన్షన్షన్ వున్న తల్లిదండ్రులు ఆధారితులు కారని పేర్కొన్నారు. ఇవి రద్దు చేసుకుంటేనే ఆధారితులుగా అర్హత కలిగివుంటారు. హెల్త్‌కార్డ్సులో చేర్పులు, తొలగింపులు నిరంతరం వుంటాయన్నారు. తల్లిదండ్రులను ఎప్పుడు ఆధారితులుగా మారితే అప్పుడే చేర్చుకోవచ్చునన్నారు. కార్డ్సులో తప్పులు దొర్లితే ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టుకు (ఏహెచ్‌సిటి) మెయిల్ చేసి, సవరణ చేసుకోవచ్చునన్నారు. భార్య లేదా భర్తలలో ఎవరికైనా ఇతర ఆరోగ్య పథకాలు వర్తించేటట్లయితే, అటువంటి పథకాన్ని రద్దు చేసుకొని, ఈ పథకములో కుటుంబ సభ్యులుగా వైద్యం పొందవచ్చన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరికీ తాను ఉద్యోగిగా వున్న డిపార్ట్‌మెంట్‌లో సంబంధం లేకుండా ఈ పథకము వర్తిస్తుందన్నారు. ప్రస్తుత దశలో ఈ పథకము వర్తించని వారందరికీ రెండవ దశలో వర్తింప చేసే అవకాశముందన్నారు. రాష్ట్రేతర ప్రాంతాలలో నివాసముండే వారి అడ్రసులు కూడ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ పథకం ఉద్యోగులకు / ఉపాధ్యాయులకు చాలా అనుకూలంగా వుంటుందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సౌకర్యాలు మెరుగు పరుస్తామన్నారు. ఉద్యోగుల కొరకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఔట్‌పేషెంట్ పరీక్షలు ఉద్యోగులకు ప్రత్యేక సమయాలలో చేస్తారన్నారు. అవసరమైన జబ్బులకు రెండు లక్షలకు మించి కూడ వైద్యము చేస్తారన్నారు. ఎవరైనా ఉద్యోగుల వివరాలు వెబ్‌సైట్‌లో లేకపోతే ఆయా హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌ను సంప్రదించాలన్నారు. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తామన్నారు. దాదాపు గంటసేపు జరిగిన సమావేశంలో అనేక అంశాలను చర్చించనైనది.

| | | |
|---|---|---|
| **(ఎన్.నారాయణ)** | **(ఎ.నర్సిరెడ్డి)** | **(ఐ.వెంకటేశ్వరరావు)** |
| గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | ప్రధానకార్యదర్శి |